విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 19 - 02 - 2025

# బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి

- లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించరాదు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్
- రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి
- అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




అనంతపురం, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు బ్యాంక్ అధికారుల సమావేశంలో అనంతపురం తెలుగుదేశం యమ్. పి. అంబికాలక్ష్మీనారాయణ మరియు కలెక్టర్ వినోద్ కుమార్ ఇతర అధికారుల సమావేశంలో మాట్లాడుతూ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి , ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ లో ఉన్న డి.పి.ఆర్.సి భవనంలో మంగళవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో అనంతపురం ఎంపి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన రుణమంజూరు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలన్నారు. లక్ష్యసాధనలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రస్తుతం సాధించిన లక్ష్యాలతో పాటు రానున్న మూడు నెలల్లో సాధించాల్సిన లక్ష్యాలకు సంబంధించి కూడా వివరాలను నివేదికలో పొందుపరచాలని ఎల్ డి ఎం కు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 34 బ్యాంకులకు సంబంధించి 290 బ్రాంచీలు కలిగి ఉందన్నారు. 51 గ్రామాల్లో ఆర్ ఓ ప్లాంట్ల కోసం బ్యాంకులకు ప్రత్యేకంగా లేఖలు రాసి అవి ఏర్పాటయ్యేలా చూడాలని ఎల్డిఎం నుఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత,స్వయం ఉపాధి శిక్షణలో పాల్గొంటున్నవారికి శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ నాటికి 39.34 శాతం మాత్రమే రుణాలు ఇవ్వడం జరిగిందని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు వెనుకబడుతున్న బ్యాంకర్లతో నిత్యం సమీక్ష నిర్వహించాలని ఎల్డీఎం, జిల్లా అధికారులను ఆదేశించారు. విద్యా రుణాలకు సంబంధించి యూకో బ్యాంక్ 109 మందికి రుణాలకు గాను కేవలం ముగ్గురికి మాత్రమే అందించారని, ఈ రుణాలను పొందేందుకు ఒక ప్రత్యేక క్యాంపైను ఏర్పాటు చేసి వంద శాతం విద్యారుణాలను అందించాలని ఆదేశించారు.వివిధ బ్యాంకుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ లను క్లెయిమ్ చేసుకునేందుకుగాను సంబంధిత శాఖలకు సంబంధించిన అధికృత అధికారి యొక్క వివరాలు తనకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎల్డీఎంకు సూచించారు. అర్హత గల పశుసంవర్ధక మరియు మత్స్య శాఖలకు చెందిన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని,ఇందుకు సంబంధించి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ఎల్డీఎం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. వివిధ పథకాలకు చెందిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న వారికి నోటీసులను జారీ చేస్తున్నామని రాబోయే సమావేశంలో వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించకపోతే సంబంధిత శాఖల ఉన్నతాధికారు లకు లేఖల ద్వారా బ్యాంకర్ల యొక్క పనితీరు బాగోలేదని తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ బ్యాంకర్లకు హెచ్చరించారు.

రైతులకు విరివిగా పంట రుణాలు అందించండి
అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జిల్లాలోని రైతుల శ్రేయస్సు కోసం బ్యాంకుల పని చేయాలని, వారికి విరివిగా పంట రుణాలను అందించి తోడ్పాటు ఇవ్వాలని సూచించారు. సామాజిక బాధ్యత క్రింద జిల్లాలోని 51 గ్రామాల్లో ఒక మినరల్ ప్లాంట్ చొప్పున ఏర్పాటు చేయాలని జిల్లాలోని బ్యాంకర్లను కోరడం జరిగిందని, ఇందుకు ప్రతి బ్యాంకర్ ముందుకు వచ్చి ఆర్ ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల కోసం ఒక మినీ బస్సును కూడా అందించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు.

ఈ సమావేశంలో ఎల్.డి.ఎం నర్సింగ్ రావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీధర్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, మెప్మా పిడి విశ్వజ్యోతి, చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి,వివిధ బ్యాంక్ సీఈఓలు, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఇళ్ల స్థలాల కోసం కథం తొక్కిన కమ్యూనిస్టులు - తాడిపత్రిలో భారీ ర్యాలీ



తాడిపత్రి, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ
కూడు, గూడు, గుడ్డ, రాజ్యాంగం కల్పించిన హక్కు అమలు చేయాలని సిపిఐ డిమాండ్ చేయడం జరిగింది. 2024 ఎన్నికల్లో పేదవాడికి పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు నివేశ స్థలం ఇచ్చి 5 లక్షల వ్యయంతో పక్కా ఇంటి నిర్మాణం చేస్తామని చెప్పి , అధికార చేపట్టినప్పటి నుంచి కాలయాపన చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. మంగళవారం అనంతపురం జిల్లా తాడిపత్రిలో దాదాపు మూడు వేల మందితో పేదవాళ్లతో కలిసి ఇంటి స్థలము, పక్కా ఇంటి నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ముందు తాడిపత్రి సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి అధ్యక్షుతన భారీ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వేలాదిమంది నిరుపేద లబ్ధిదారులు తరలివచ్చారు. బహిరంగ సభ ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ పేదలకు బలమైన భరోసా ఇచ్చిందని పట్టణ ప్రజలకు రెండు సెంట్ల నివేశ స్థలం ఇచ్చి నాలుగు లక్షలతో పక్కా ఇంటి నిర్మాణం చేపడతామని పల్లెల్లో మూడు సెంట్ల స్థలం ఇస్తామని నమ్మ బలికిందన్నారు. అధికారంలోకి వచ్చాక కూడా ప్రతి కేబినెట్ మీటింగ్ లో 26 జిల్లాల్లో పేదవాళ్ళను గుర్తించి పక్కా ఇంటి నిర్మాణం చేపడతామని రాజకీయాలకు అతీతంగా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ , మున్సిపల్ సిబ్బంది ముందుకు సాగడం లేదని ఆవేదన చెందారు. పేదవాళ్లందరికీ ఇంటి స్థలం దక్కేదాకా కమ్యూనిస్టు పార్టీ తోడుగా ఉంటుందన్నారు. అర్జీల రూపంలో ప్రజల నుంచి తీసుకున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేర్చి న్యాయం జరిగేదాకా మీ వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. తాడిపత్రి , మదనపల్లి, కర్నూలు తదితర పట్టణాల్లో ఇప్పటికే ఆందోళన ఉధృతమైందని ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలని సూచించారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉన్నాయని ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇంటి నిర్మాణం చేసేదాకా పోరాడుతామని లబ్ధిదారులు ఎవరూ భయపడాల్సిన పనిలేదని రామకృష్ణ కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలో అనేక మంది లబ్ధిదారులు పక్కా ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఇదే సమస్య నెలకొందని ఎమ్మెల్యేలు ,రెవెన్యూ ,హౌసింగ్ ,మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని లబ్ధిదారు గుర్తించాలని సూచించారు. జగన్ హయాంలో సెంటు భూమిలో పక్కా ఇల్లు నిర్మిస్తే అవి పేదవాడికి సరిపోలేదని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం అయినా పేదల పట్ల ప్రేమ చూపించి పక్క ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు కూడా పక్కా ఇండ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 33 లక్షల మందికి ఇళ్ల స్థలాల పట్టాల కాగితాలు పంపిణీ చేశారు. పట్టణాల్లో 1 సెంటు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు చొప్పున ఇవ్వడం జరిగింది. నిర్మాణానికి 1,80,000 ఇచ్చారు పల్లెల్లో పాక్షికంగా ఇంటి నిర్మాణం జరిగింది పట్టణంలో నగరాల్లో ఉసే లేదు అదేవిధంగా వంకలు వాగులు నివాసానికి యోగ్యం కానీ ప్రాంతాలలో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మౌలిక సదుపాయాలు సమకూర్చకుండా జగనన్న కాలనీలా నిర్మాణం జరగలేదు. సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో నగరాల్లో రెండు సెంట్లు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారు పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా తాడిపత్రిలో ధర్నా కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది ప్రజలందరూ అర్జెంటు చేత పట్టుకొని మండుటెండలు సైతం లెక్కచేయకుండా చంటి పిల్లలను సంకలో ఎత్తుకొని రావడం జరిగింది. ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం తక్షణం అర్జీలు అన్నీ కూడా ఎంక్వయిరీ చేసి అర్హులైనటువంటి వారిని ఆన్లైన్లో ఎక్కించి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలి ఇంటి నిర్మాణం వెంటనే యుద్ధ ప్రాతిపదిగిన చేపట్టవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తున్నది.

## దళిత ద్రోహి జగన్ రెడ్డి



శింగనమల, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ
జగన్ రెడ్డి రౌడీ మూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నాయి. నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ నమ్మించి గొంతుకోస్తున్న జగన్ రెడ్డి దళితులపై దాడులు చేసి హింసించిన వారిపై అమితమైన ప్రేమ వలకబోస్తున్నారు. దళితులపై దాడి చేసి అవమానించిన వారిని ప్రత్యేకంగా జైలుకు వెళ్లి పరామర్శించడం జగన్ రెడ్డి నిరంకుశత్వానికి నిదర్శనం. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును జగన్ ఒక సభలో తన పక్కనే కూర్చోబెట్టుకోవడం సిగ్గుచేటు. అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన వల్లభనేని వంశీని జైలుకు వెళ్లి కలవడం అంటే దళితులపై అరాచకాలను ప్రోత్సహించడం కాదా? ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిని కిడ్నాప్ చేసి హింసించి అంతకుముందు అతను పోలీసులకు ఇచ్చిన సాక్ష్యాన్ని వక్రీకరించి కోర్టులో సాక్ష్యం ఇచ్చేలా బెదిరించిన తప్పుడు వ్యక్తి వంశీ. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వల్లభనేని వంశీకి నేనున్నాను.. నీకోసం వస్తున్నాను అని సానుభూతి తెలిపడానికి జైలుకు వెళ్లిన జగన్ రెడ్డికి, జైలులలో ఉన్న దొంగల ముఠాకి ఎలాంటి తేడాలేదు. అనేక కేసుల్లో ముద్దాయి, అసాంఘిక శక్తిగా పేరు గాంచి దళితులను ఊచకోత కోసి మహిళల వ్యక్తిత్వ హననం చేసిన వంశీని జైల్లో జగన్ ములాఖత్ వెళ్లడం విడ్డూరం. ముద్దాయిలపై జగన్ రెడ్డి చూపిస్తున్న ప్రేమ, అప్యాయతల వెనుక ఉన్న అంతర్యమేంటో? పైగా జగన్ వంశీని నిజాయితీపరుడు, పాపం పుణ్యం తెలియనివాడని వెనకేసుకురావడం దుర్మార్గం. జగన్ కి భయపడి తన సొంత చెల్లి, తల్లి పక్క రాష్ట్రానికి వెళ్లి తలదాచుకున్నారు. సొంత బాబాయిని అన్యాయంగా గొడ్డలితో నరికి చంపిన దుర్మార్గుడుకి రాష్ట్ర ప్రజలంటే ఒక లెక్క. సొంత కుటుంబ సభ్యులకే లేని రక్షణ రాష్ట్ర ప్రజలకు జగన్ రెడ్డి కల్పిస్తాడనుకోవడం భూటకం. వల్లభనేని వంశీ అరాచకాలకు కొమ్ముకాస్తున్న జగన్మోహన్ రెడ్డికి ఈ నేరాలకు సంబంధం ఉన్నట్లు కాదా జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో 200 మందికి పైగా దళితులను దారుణంగా హతమార్చారు. దీనిని బట్టి చూస్తే జగన్ రెడ్డికి దళితులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చెన్న ఘటనలే చెబుతాయి. జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించింది. టీడీపీ ఐదేళ్ల పాలనలో 8,211 మాత్రమే దాడులు జరిగితే, వైసీపీ ఐదేళ్ల పాలనలో 56,981 జరిగాయి. 2014-19తో పోల్చితే, వైసీపీ హయాంలో దళితులపై 10 రెట్లు దాడులు పెరిగాయి. ఇదేనా జగన్ రెడ్డికి దళితులపై ఉన్న ప్రేమ. ఇలాంటి జగన్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే అర్హత లేదు. ఇలాంటి విద్రోహ చర్యలకు పాల్పడిన జగన్ రెడ్డి దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారు. దళితులంటే జగన్ రెడ్డికి ప్రేమే లేదు. ఎన్నికల సమయంలో మాత్రమే జగన్ రెడ్డికి దళితుల యోగ క్షేమాలు గుర్తుకు వస్తాయి. ఓట్లు కోసం దళితులు కావాలి, పక్కన కూర్చోడానికి మాత్రం దళితులు వద్దు. దళితుల ఓట్లతో రాజకీయ పీఠమెక్కాలి. వాళ్ల ధన, మాన, ప్రాణాలకు మాత్రం రక్షణ కరువు. గత ఐదు సంవత్సరాల్లో జగన్ రెడ్డి దళితులపై చూపించిన కపట ప్రేమ ఇదే.

## ఆరోగ్యశ్రీ రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు మంత్రి నియోజకవర్గ హరీష్ బాబు సూచన



బత్తలపల్లి, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ
ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సలు పొందే రోగుల పట్ల,సంబందీకులు పట్ల దురుసుగా ప్రవర్తించిన, విధులలో అలసత్వం వహించిన చర్యలు తప్పవని మంత్రి సత్య కుమార్ యాదవ్ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు. ఆరోగ్య మిత్రలకు సూచించారు.మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఆర్తో వార్డులో చికిత్స పొందుతున్న పోట్లమర్రి గ్రామానికి చెందిన కుమ్మర మదనాపు ఆదినారాయణను బిజెపి నాయకులతో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పరామర్శించి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకంలో రోగుల పట్ల కుటుంబీకుల పట్ల ఆరోగ్య మిత్రలు వ్యవహరిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ సమయంలో ఆరోగ్య మిత్ర బాలాజీ వ్యవహరించిన దురుసు ప్రవర్తనపై హరీష్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత ఆరోగ్య మిత్ర జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవితో ఫోన్లో ఆరోగ్య మిత్ర వ్యవహార శైలిపై వివరణ కోరారు.ఆరోగ్య మిత్ర దురుసు ప్రవర్తన వల్ల, పత్రికలలో ఆరోగ్యశ్రీ అమలుపై వ్యతిరేకత వార్తలు వస్తే ధర్మవరం నియోజకవర్గం ఎమ్మెల్యే,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు. సిబ్బంది పనితీరు, విధులలో అలసత్వం విడనాడి ఆరోగ్య శ్రీ పథకంకు అపవాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఆసుపత్రికి వచ్చినప్పుడు రోగులు బాధలలో ఉంటారని వారి పట్ల మానవత్వాన్ని కనబరిచి మంచి మనసుతో వివరాలు తెలుసుకొని ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ చేయాలని ఆరోగ్య మిత్రలకు సూచించారు. బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో ఇప్పటికే పలుమార్లు ఆరోగ్య మిత్రల పట్ల ఫిర్యాదులు అందాయని ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని విధులు నిర్వర్తించి ఆరోగ్యశాఖకు,మంత్రి సత్య కుమార్ యాదవ్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి కన్వీనర్ ఆకులేటి భాస్కర్,కావేటి మల్లికార్జున,డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ధర్మవరం పట్టణ బిజెపి అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, సాకే ఓబులేసు,పోతుకుంట రాజు,రాధాకృష్ణ, రామాంజనేయులు,చిన్న లింగమయ్య పెద్ద లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

## వైద్య సేవలను పరిశీలించిన స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్



అనంతపురం, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ)
వైద్య ఆరోగ్య శాఖ స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ , అనంతపురం జిల్లా పర్యటన లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలుపరుస్తున్న వివిధ ఆరోగ్య సేవలకు సంబంధించి వాటి అమలుతీరును పట్టణంలోని ఆదిమూర్తి నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించి పరిశీలించడం జరిగింది
ఈ సందర్భంగా ల్యాబ్ టెస్టులకు సంబంధించి నిర్వహించు రికార్డులను ,అలాగే హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంకు సంబంధించిన రిపోర్ట్స్ ను ,అలాగే ఓపి సేవల వివరాలను మరియు మాతా శిశు సంరక్షణ సేవలు కు సంబంధించిన సేవలు గురించి అక్కడ సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు, అనంతరం" రుద్రంపేట" లో ఉండే విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించి అక్కడ నిర్వహించే వైద్య పరీక్షలు మరియు గర్భిణీ స్త్రీలకు అందించు వైద్య సేవలు గురించి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కు తగు సూచనలు చేయడం జరిగింది.
అనంతరం జిల్లా వైద్య శాక కార్యాలయాన్ని సందర్శించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాక అధికారి డా ఈ బి దేవి తో పలు వైద్య సేవలు గురించి చర్చించడం జరిగింది .ఫీల్డ్ సందర్శనలో అడిషనల్ డైరెక్టర్ తో పాటు , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి " డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ ఎం , కిషోర్, ఫణి, మొదలగు వారు పాల్గొన్నారు

## రీ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాస్



యాడికి, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

గుంతకల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ యాడికి మండలం చందన రెవెన్యూ గ్రామంలోని దయ్యాలమడుగు గ్రామములో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ రీ సర్వే అధికారులకు సలహాలు సూచనలు ఇస్తూ గ్రామ రైతులకు కూడా రీ సర్వే ప్రాముఖ్యతను తెలియజేస్తూ భూమికి సంబంధించిన ఏ సమస్య అయినా రీ సర్వేలో పరిష్కరించుకోవచ్చని, కావున ఈ రీ సర్వే అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, గుంతకల్ చంద్రశేఖర్ రెడ్డి, యాడికి మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు రాజ్ కుమార్, మండల సర్వేయర్ శేష సాయి, గ్రామ సర్వేయర్ రాజశేఖర్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు నరసింహరాజు, రాందాసు, తదితర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

## చందన గ్రామంలో కేబుల్ వైర్ల చోరీ



యాడికి, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

యాడికి మండలం చందన గ్రామంలో సోమవారం రాత్రి కేబుల్ వైర్ల చోరీ జరిగినట్లు సంబంధిత రైతులు తెలిపారు. చందన గ్రామానికి చెందిన పలువురు రైతులు బోరు బావుల కింద వ్యవసాయం చేసుకుంటున్నారు. సోమవారం రాత్రి దాదాపు తొమ్మిది బోరు బావుల వద్ద కేబుల్ దొంగలు కేబుల్ వైర్ల చోరీకి పాల్పడినట్లు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా చందన గ్రామానికి చెందిన రైతులు మధు,ఓంకారయ్యా, రామకృష్ణ, నాగేంద్ర, ఆదిరంగారెడ్డి, నాగయ్య కేబుల్ వైర్ల దొంగలపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు

## ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు



యాడికి, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని భక్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని అంతా విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి వేకువ జాముననే సుప్రభాత సేవ, మహాగణపతి పూజ, మహా మంగళహారతి, తదితర ప్రత్యేక పూజాది కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం మహిళా భక్తుల చేత కుంకుమార్చన, సహస్రనామార్చన నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు

## కడదరకుంట లోని సర్వేనెంబర్ 27 ను పరిశీలించిన అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ బి. వినూత్న



కూడేరు, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని సర్వే నంబర్ 27 విస్తీర్ణం 10.99 ఎకరాల భూమి దళితులు, కురుబలు మధ్య భూమి వివాదాస్పదంగా మారడంతో పొలం దున్నడానికి కురుబలు, అడ్డుకోవడానికి దళితులు ఇరువురి మధ్య భూ సమస్య వివాదాస్పదంగా మారి పరస్పర వివాదం చిలికి చిలికి గాలి వానగా మారడంతో మంగళవారం రోజున అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ బి.వినూత్న రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించారు. అనంతరం భూ సమస్య ను ఇరు వర్గాలు వాదన విన్నా అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ బి.వినూత్న పూర్వపరాలను (రికార్డులను) పరిశీలించి అర్హత మేరకు సమస్య పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని ఆమె అన్నారు

## రాకెట్లలో వడదెబ్బ పై అవగాహన కార్యక్రమ



ఉరవకొండ, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యుటర్ఎస్ ఎం డి. షఫీ హెల్త్ సూపరవైజర్ శేఖర్ వడదెబ్బ పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న దృశ్య ఉదయం 10 గంటల నుండి సాయంత్ర 4 గంటల వరకు బయట ఎండలో తిరగ రాదని ఎక్కడికైనా వెళ్లేటప్పుడు వెంట నీరు తీసుకెళ్లలని ,నల్లటి దుస్తులు ధరించరాదని, కాలికి చెప్పులు, తలకు టోపి లేదా తలపాగా ధరించి బయటకు వెళ్లాలని చెప్పారు ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తలతిరగడం నీరసం జ్వరం నాలుక ఎండిపోవడం సృహకోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అనంతరం వారందరికీ వడదెబ్బ కు సంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి ఆశాలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనతో అర్బన్ టీడీపీ కార్యాలయంలో నందమూరి తారకరత్న వర్ధంతి కార్యక్రమం



అనంతపురం, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

అనంతపురం ఈరోజు తెలుగుదేశం కార్యాలయం నందు నందమూరి తారకరత్నను తెలుగుదేశం పార్టీ శ్రేణులుగా.. నందమూరి అభిమానులుగా ఎప్పటికీ మరువలేమని అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో తారకరత్న 2వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. తారకరత్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు తారకరత్న వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. ఆయన మరణించి రెండేళ్లైనా ఆయన జ్ఞాపకాల్ని మరవలేకపోతున్నామన్నారు. ఓ వైపు సినిమాల్లో రాణిస్తూనే.. ఇంకోవైపు పార్టీకి సేవలందించారన్నారు. ఒకసారి 9సినిమాలకు సైన్ చేసి రికార్డ్ సృష్టించారన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో ఆయన నిలబడ్డారన్నారు. కేవలం నటుడు, టీడీపీ నాయకుడిగానే కాకుండా ఒక మంచి మనస్తత్వం ఉన్న మనిషిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఎప్పుడు ఎవరు కలిసినా ఎంతో ఆప్యాయంగా పలుకరించేవారన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడానికి ఆయన శ్రమించారన్నారు. అయితే ఇలా అనుకోకుండా మరణించడం నేటికీ మరువలేకున్నామన్నారు. ఆయన ఇప్పుడు బ్రతికి ఉంటే కచ్చితంగా ఎంతో సంతోషించేవారన్నారు. తారకరత్నను తెలుగు ప్రజలు, ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ఎప్పటికీ మరువలేరన్నారు.

## నింబగల్లు ప్రాథమిక గొర్రెల సహకార సంఘం ఎన్నికలు ఏకాగ్రీవం అధ్యక్షులు, ఆంజనేయులు, ఉపాధ్యక్షులు, ఎర్రమ్మ



ఉరవకొండ, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

ఆర్థిక శాఖా మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ , పయ్యావుల సీనప్ప ఆదేశాల మేరకు గ్రామ నాయకులు కొంక సిద్దప్ప,%ఖ% వెంకటేసులు, జెట్టి సూరి బాబు,తిమ్మరాజు, పర్వతప్ప సురేష్ ,పుల్లన్న, రామంజి ,వన్నురుస్వామి నింబగల్లు గ్రామ ప్రజల మధ్య ఏకగ్రీవంగా ప్రాథమిక గొర్రెల సహకార సంఘం ఎన్నికలు ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామం నందు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నేడు నింబగల్లు ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సభ్యులతో సమావేశం ఏర్పరిచి ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

సంఘం అధ్యక్షులుగా ఇంద్రాళ్ళ ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఏరురు ఏర్రమ్మ,

డైరెక్టర్ లుగ బొడ్రాయి చిన్న తిప్పన్న, కురుబ రామచంద్ర ,కప్పల ఒలన్న, సింపిరి హనుమంతు, సాగబంద సుంకన్న, ఏడుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని ఎలక్షన్ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారులుగా గుంతకల్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ పల్ల మహేష్ మరియు పశుసంవర్ధక సహాయకులు రెడ్డిమాసి అనిల్ హాజరయ్యారు

## క్షణ తరగతుల పరిశీలన అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ బి. విన్నూత్న



కూడేరు, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

కూడేరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో అంగన్వాడి టీచర్లకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం రోజున అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ప్రారంభించారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లకు ఆరు రోజులపాటు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని కూడేరు హైస్కూల్లో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సమగ్రాభివృద్ధికి వినియోగించాలని తెలియజేశారు. అలాగే డీఈవో ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ శిక్షణ అంగన్వాడీ టీచర్లకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసి శైలజ మరియు ఎంఈఓ వన్ మహమ్మద్ గౌస్ ఎంఈఓ టు సాయి కృష్ణ , రిసోర్స్ పర్సన్ లు ప్రసాద్ ఆనంద్ నాయక్ రమణ ప్రసాద్ మరియు సిఆర్పిలు శివ రమణ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో నాలుగు పతకాలు సాధించిన కళ్యాణదుర్గం కానిస్టేబుల్ కు జిల్లా ఎస్పీ అభినందన



అనంతపురం, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

ఆంధ్ర ప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో నాలుగు పతకాలు సాధించిన కళ్యాణదుర్గం కానిస్టేబుల్ షఫీ ను జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ఐపిఎస్ గారు అభినందించారు. పతకాలు ప్రదానం చేయడంతో పాటు కానిస్టేబుల్ కు సన్మానం చేశారు. వివరాలు... ఆంధ్ర ప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో అన్ని జిల్లాల నుండి సుమారు 1000 మంది అథ్లెట్స్ పాల్గొన్నారు. ఈనెల 7,8,9 తేదిలలో స్థానిక నీలం సంజీవరెడ్డి మైదానంలో జరిగిన 100 మీటర్స్ ఈవెంట్ లో మూడవ స్థానం... 200 మీటర్స్ లో ప్రథమ స్థానం... 400 మీటర్స్ లో ప్రథమ స్థానం... 4X100 రిలేలో రెండో స్థానం లో నిలిచి మొత్తం 4 పతకాలు సాధించాడు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ గారు కానిస్టేబుల్ షఫీని అభినందిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛేంబర్లో ఈరోజు సన్మానించారు. వచ్చే నెల మార్చి నాలుగు నుండి తొమ్మిదవ తేదీ వరకు బెంగుళూరులో నిర్వహించే జాతీయ పోటీలకు అర్హత సాధించాడు

## జీవ వైవిధ్య పంటలతో నేలకు సారం




ఉరవకొండ, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

జీవవైవిధ్య పంటల సాగుతో నేలకు సారం లభిస్తోందని లక్ష్మానాయక్ తెలిపారు. ఉండబండ గ్రామంలో రైతు సుధాకర్ పొలంలో 0.75 ఎకరాల్లో వేయడం జరిగింది ఈ ప్రోగ్రాంలో పాల్గొనడానికి జిల్లాస్థాయి నుంచి సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్ బీడు భూముల్లో 5 ప్రధాన పంటలు 1.ఆముదం 2.సజ్జ 3.కంది 4 గోరుచిక్కుడు 5.అనుములు వీటితో పాటు 20 రకాల జీవ వైవిధ్య పంటలను రైతుతో వేయించాడు ఈ పంటల ద్వారా నేల సారవంతమై తద్వారా ఖరీఫ్ లో వేయబోయే పంటల దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారని తెలియజేసారు. ఉరవకొండ డివిజన్ లో అన్ని ప్రకృతి వ్యవసాయ గ్రామంలో రైతులతో సాగు చేయించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ నుంచి వచ్చిన సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్ సురేష్ ఉరవకొండ డివిజన్ మాస్టర్ ట్రైనర్ ధనుంజయ విడపనకల్ మండల యాంకర్ తొలిసే నాయక్ సంధ్య ఉండబండ గ్రామ నాయకుడు వన్నూరుస్వామి రైతులు పాల్గొనడం జరిగింది

## పంచాయతీ స్థలాక్రమణలపై చర్యలు చేపట్టాలి



ఉరవకొండ, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

పట్టణంలోని పంచాయతీకి చెందిన ఆంధ్ర హ్యాండ్లూమ్స్ కు కేటాయించిన స్థలం అక్రమాలపై విచారణ చేపట్టి తక్షణమే తక్షణమే తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ కు, సర్పంచుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బ్యాళ్ల ప్రసాద్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు ఉరవకొండ పట్టణం సర్వే నంబర్ 530( పి ) లో గ్రామ పంచాయితీ పబ్లిక్ స్థలం 2025 సంవత్సరం లో ఆంధ్ర హ్యాండ్లూమ్స్ కి కేటాయించారు, అయితే ఈ స్థలం ప్రజలకు ఉపయోగపడక పోక అన్యక్రాంతానికి గురి అయ్యిందని బ్యాళ్ల ప్రసాద్ ఆరోపించారు. ఈ స్థలాన్ని కేటాయించిన ఆంధ్ర హ్యాండ్లూమ్కి సంబంధించి వ్యక్తి 13 సెంట్లు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకొని డబ్బులు సొమ్ము చేసుకొన్నట్లు ప్రసాద్ ఆరోపించారు , పంచాయతీ స్థలాల కేటాయింపు అర్హత గ్రామపంచాయతీకి లేదు ప్రభుత్వ స్థలాలకు చైర్మన్గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. నిబంధనలకు నీళ్లు వదిలి ఇది అక్రమ కేటాయింపుగా. ఆంధ్ర హ్యాండ్లూమ్ యజమాని తన బాబు సంపాదించిన సంత స్థలంగా అమ్మకం చేసి అక్రమాలకు పాల్పడ్డారు. ఈ స్థలం ప్రైవేట్ మార్కెట్ విలువ ఒక్కో సెంటు ధర, 5,00,000 పలుకుతుంది, పంచాయతీ స్థలాన్ని తక్షణమే తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బ్యాళ్ల ప్రసాద్ పంచాయతీ అధికారి పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.

## బిజెపి మండల కమిటీ ని ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



కూడేరు, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ)

కూడేరు మండలం మండల కేంద్రంలోని మంగళవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో 16 మంది సభ్యులతో కూడిన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు సుధాకర్ స్వామి, రాంభూపాల్ రెడ్డి ని నియమించగా ఉపాధ్యక్షులు ఏ. మల్లికార్జున,డి. రామ్మోహన్, కే. వరలక్ష్మి, నాగేంద్ర. లక్ష్మీబాయ్,ఏ కే రామాంజనేయులు ను నియమించారు. కార్యదర్శులుగా సి .ఓబులేసు, నగేష్ నాయక్, ఏకే .విశ్వనాథ్,సర్దానమ్మ, శివరామకృష్ణ,కే. లక్ష్మీదేవి కోశాధికారి , శ్రీనివాసలు, ఆర్వో. మల్లేశ్వరి ఈ సమావేశం లో పాల్గొన్నారు

## బీసీ కార్పొరేషన్ ఋణలకు అప్లై చేసిన వారు 19న హాజరు కావాలి



కూడేరు, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ)

కూడేరు మండలం నందు బీసీ కార్పొరేషన్ లోను విషయం పై అప్లై చేసుకున్న లబ్ధిదారులు 19వ తేదీ అనగా గురువారం వారి సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎంపీడీవో కుల్లాయి స్వామి పత్రిక ప్రకటన తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 19వ తేదీ గురువారం ఉదయం 10:30 కు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కూడేరు, జల్లిపల్లి బ్యాంకు వారు అప్లై చేసిన లబ్ధిదారులు ఇంటర్వ్యూ చేస్తారని, అలాగే మధ్యాహ్నం రెండు గంటలకు స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పెనకచర్ల డ్యాం బ్యాంకువారు బీసీ కార్పొరేషన్ లోన్లు కింద అప్లై చేసిన అభ్యర్థులను ఇంటర్వ్యూలు ,జరుపుతున్నారని,బిసి కార్పొరేషన్ లోన్స్ కు అప్లై చేసిన అందరూ స్థానిక కూడేరు మండలం ఎంపీడీవో కార్యాలయం నందు పై తెలిపిన సమయంలో హాజరు కావలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి విలేకరులకు తెలియజేశారు

## శత జయంతి ఉత్సవాలలో భాగంగా విశేషపూజలు అందుకున్న శ్రీ కోదండ రామస్వామి



ఆత్మకూరు, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని సనప గ్రామంలో శ్రీ కోదండ రామాలయం పెద్ద కరణం నారాయణ రావు ప్రతిష్టించి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మూడు రోజుల పాటు విశేష పూజ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున పూర్ణాహుతి కార్యక్రమంతో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు అఖండ భోజన కార్యక్రమాలతో పాటు నాలుగు గ్రూపులు భజన బృందం వారు ఈ అఖండ భజనలో పాల్గొని అఖండ భజన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

## కార్పొరేషన్ల రుణ దరఖాస్తుల పరిశీలన



శింగనమల, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

మండల వ్యాప్తంగా బీపీఎల్ కుటుంబాలకు చెందిన బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, కమ్మరి, శాలివాహన నిరుద్యోగ అభ్యర్థులు రుణాలు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న పలువురు నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను పరిశీలన చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మండల పరిధిలోని వెంకటాంపల్లి కెనరా బ్యాంకు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్లూరు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గార్లదిన్నె పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుదారుల చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు పరిశీలన చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు.

## సమస్యలపై జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందజేసిన రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు



అనంతపురం, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ ని ఈరోజు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు మహబూబ్ సాహెబ్ (భాష) ఆధ్వర్యంలో జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు కలిశారు. 1961 నుండి 1975 వరకు రిక్రూట్ కాబడిన పోలీస్ సిబ్బంది యొక్క ప్రొబేషన్ కాలానికి సంబంధించిన యాన్యువల్ ఇంక్రిమెంట్, వెయిటేజ్ ఇంక్రిమెంట్ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా జిల్లాలో రిటైర్డ్ పోలీస్ అధికారులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ గారికి విన్నవించారు. ఇందుకు జిల్లా ఎస్పీ గారు సానుకూలంగా స్పందిస్తూ పరిశీలించి పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం నాయకులు నూర్ మహమ్మద్, భీమప్ప, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# రథ నిర్మాణానికి గ్రహణం

ఉరవకొండ, ఫిబ్రవరి 18 (అనంత ప్రభ

అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథ నిర్మాణానికి గ్రహణం పట్టింది. రథానికి చెదలు తొలచి తేదీ 29 ఏప్రిల్ 2023న కుప్పకూలి బోల్తా పడింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర మహిమతో ఏ ఒక్క భక్తునికి గాయాలు ప్రాణహాని జరగలేదు. 'అనంత ప్రభ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిశోధించి రథ పరిస్థితి, దుస్థితి ఎప్పటికప్పుడు కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చింది. అయితే దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత వెరసి రథం కుప్ప కూలిపోయింది. రథం కూలీ బోల్తా పడిన దుర్ఘటనతో దేవస్థాన అధికారులు చేసేదిలేక ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా కదిరి దేవస్థానం నుంచి రథాన్ని తెప్పించి ఆ సంవత్సరం రథోత్సవాన్ని ముగించారు.

నూతన రథ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. రూ 1.78 కోట్లకు గౌతమ్ రెడ్డి అనే గుత్తేదారు దక్కించుకున్నారు.

రూ1.38 కోట్లకు తయారీదారునితో ఆయన ఒప్పందం కుదుర్చుకున్నారు. తయారీ నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. రథ తయారీకి దేవస్థానానికి చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు సైంధవుల్లా అడ్డుకట్ట వేస్తున్నారు. చెరో వ్యక్తికి రూ 15 లక్షలు గుడ్ విల్ చెల్లించి రథ నిర్మాణ పనులు చేసుకోవాలంటూ ఆ ఇరువురు తయారీదారునికి హుకుం జారీ చేశారు. దీంతో డ్యామిట్ కథ అడ్డం తిరిగింది. ఇంత పెద్ద మొత్తంలో గుడ్ విల్ చెల్లిస్తే తాను నాణ్యమైన కలపకు బదులు నాసిరకమైన కలప వినియోగించాల్సి



వస్తుందంటూ తయారీదారుడు నెత్తి నోరు మొత్తుకున్నాడు. అలాగే రథ నిర్మాణ భాగస్వామిగా కర్ణాటక రాష్ట్రం కొప్పలంకు చెందిన వ్యక్తిని చేర్చుకోవాలని తయారీదారునిపై ఒత్తిళ్లు తెచ్చారు. కీలక వ్యక్తులు తయారీదారునికి మధ్య పెద్ద ఎత్తున వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో కీలక వ్యక్తి ఓ రాజకీయ నాయకుని పేరు ప్రస్తావనకు తెచ్చారు. అతని బాబుకు చెప్పుకున్న తాను తగ్గేదే లేదంటూ హెచ్చరించారు.. ఆ కీలక వ్యక్తి ఉద్యోగంలో ఈనాడు కొనసాగుతున్నాడు అంటే ఆ సోదరుల చలువే అందుకు కారణం. ఈ మొత్తం వ్యవహారాన్ని సెల్ ఫోన్ లో చిత్రీకరించాడు. అయితే దేవాదాయ శాఖ అధికారి ఆ రికార్డింగ్ మొత్తాన్ని డిలీట్ చేయించారు. రథ నిర్మాణానికి గ్రహణం పట్టింది.

రథ నిర్మాణ నిర్లక్ష్యానికి కారకులు గుత్తేదారా? లేక తయారీదారా? దేవస్థానంలో పనిచేసే ఆ ఇద్దరు కీలక వ్యక్తులదా? అంటూ భక్తులు దాతలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు.నూతన రథ నిర్మాణం కోసం కోటి ఆశలతో,



కోటి కళ్ళతో ఎదురు చూస్తున్న దాతల, భక్తుల ఆశలపై అభివృద్ధి విరోధకులు నీళ్లు చల్లారు.విరాళాలు, హుండీ ఆదాయం, భూమి గుత్తలతో నానాటికి స్వామి ఆదాయం ఎగిసిపడుతోంది. అయితే అభివృద్ధి మాత్రం నానాటికి అడుగంటుతోంది.పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలే లేవు. పెన్నోబిలంలో జింకల పార్క్ ఏర్పాటు ఊసే లేదు. దేవస్థాన ఆవరణంలో అడుగడుగునా అపరిశుభ్రత తాండవిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు.ఇక అక్రమార్కుల భారతం పట్టాల్సిన శ్రీ లక్ష్మీనరసింహుడు నిద్రవ-ంత్తులో జోగుతున్నారు. ఆయన పంచలోహ విగ్రహాలు చోరీకి గురి అయినప్పటికీ ఆయన పట్టించుకోవడం లేదు. దీనితో దేవతలకే దిక్కు లేకుండా పోతోందనే విమర్శలు సైతం గుప్పిస-్తున్నారు. ఇది ఇలా ఉంటే పెన్నోబిలంలో నగదు దొంగతనాలు, బంగారు గొలుసు దొంగతనాలు, వాహన చోరీలతో భక్తులు బెంబేలెత్తిపోతున్నారు.

గుడ్ విల్ విభేదాలతో బ్రేక్ పడిన రథ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి దాతల,భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాల్సిన ఆవశ్యకత అటు దేవస్థాన ఉన్నతాధికారుల పైన, రాష్ట్ర మంత్రివర్యుల పైన ఎంతైనా ఉంది.







## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

శంఖ ప్రక్షాళన

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

పీచు ఆహారం

ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్‌జి

వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మా-ర్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్లు పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

# వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్ల ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు

కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా

మామిడి పండ్ల గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్ల గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

..........................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము

కావాల్సిన పదార్థాలు

పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా

పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................

కివీ ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు

కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా

కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.



## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలొ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సహాయపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు

తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్

బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

AP 4PG 19 02 2025 WEDNESDAY qxp_Layout 1 18-02-2025 10:16 PM Page 4



# 'స్టార్ హీరోకు మనవరాలిగా చేశా.. ఇప్పుడు హీరోయిన్‌గానా?' స్టార్ బ్యూటీకి





వెండితెర మీద రారాణిగా వెలిగిపోయిన హీరోయిన్లలో శ్రీదేవీ ఒకరు. అందం, అభినయంతో ఆమె ఎంతో మందిని అభిమానులుగా మార్చేసుకొన్నారు. తెలుగు మాత్రమే కాకుండా దక్షిణాదితోపాటు ఉత్తరాదిలో కూడా స్టార్ హీరోయిన్‌గా మారిపోయారు. హిందీ, తమిళం, తెలుగులో ఆమె నటించిన సినిమాలు సంచలన విజయాలు సాధించాయి. అయితే గతంలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీదేవీ మాట్లాడుతూ.. రాఘవేంద్రరావుతో ఉన్న అనుబంధాన్ని చెప్పుకొన్నారు. ఆమె చెప్పిన మాటలు మీరే చూడండి..

దర్శకుడు రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో పనిచేయడం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. ఆయన సినిమాలో పనిచేసిన ప్రతీ హీరోయిన్ ఒక డ్రీమ్ గర్ల్ అవుతుంది. మేము చేసిన ప్రతీ సినిమా హిట్.. ప్రతీ పాట హిట్. నేను రాఘవేంద్రరావు కలిసి పనిచేసిన మొదటి సినిమా పదహారేళ్ల వయసు అని తన గత అనుభవాలను శ్రీదేవీ గుర్తు చేసుకొన్నారు.

ఒక రోజు రాఘవేంద్రరావు నా వద్దకు వచ్చారు. ఆయనతో మాట్లాడుతూ.. మీకు ఓ షాకింగ్ న్యూస్ ఇవ్వబోతున్నానని చెప్పాడు. నువ్వు నేను కలిసి మళ్లీ వర్క్ చేయబోతున్నాం అని చెప్పారు. దాంతో అది షాకింగ్ న్యూస్ ఎలా అవుతుంది? మంచి న్యూస్ కదా అని ఆయనను ప్రశ్నించాను. దాంతో లేదు లేదు నువ్వ ఓ పెద్ద హీరోతో కలిసి నటిస్తున్నావు అని చెప్పారు.

అయితే రాఘవేంద్రరావు పెద్ద హీరో అని చెప్పగానే.. నాలో ఆసక్తి పెరిగింది. వెంటనే ఆ పెద్ద హీరో ఎవరో చెప్పండి అని అన్నాను. అయితే కాసేపటికి ఆయన ఎవరో కాదు.. ఎన్టీ రామారావు గారు. ఆయనతో నీవు నటించబోతున్నావని చెప్పారు. దాంతో నేను నిజంగానే షాక్ గురయ్యాను అని శ్రీదేవి చెప్పారు.

అయితే ఎన్టీ రామారావు పక్కన హీరోయిన్‌గా అని చెప్పగానే.. సార్ నేను.. ఇంతకు ముందు నేను ఆయన పక్కన నేను మనవరాలిగా నటించాను. నేను ఎలా హీరోయిన్‌గా చేయగలగుతాను అని అడిగాను. దాంతో మీరు భయపడొద్దు.. నేను ఉన్నాను కదా.. ఎన్టీఆర్‌తో కూడా చెప్పాను. ఆయన కూడా ఒప్పుకొన్నారు. నేను చాలా సంతోషంలో మునిగిపోయాను అని శ్రీదేవీ చెప్పారు. గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో వైరల్ అవుతున్నది.

గతంలో శ్రీదేవీ, ఎన్టీఆర్ కలిసి నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాయి. ఈ సినిమాలు భారీ కలెక్షన్లు వసూలు చేయడంతో సూపర్ హిట్ అందుకొన్నాయి. వారిద్దరి జోడి క్రేజీగా మారింది. వారు నటించిన సినిమాల్లో వారి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ అభిమానులను ఆలరించింది. వారిద్దరి కలిసి నటించిన సినిమాల్లోని పాటలు అన్ని వర్గాలను ఆకట్టుకొన్నాయి.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# రాజమౌళి ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.. ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే కెరీర్ మరోలా





దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనుడు. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం సౌత్ వరకే పరిమితం అయ్యేవి. కానీ, రాజమౌళి ఎంట్రీతో తెలుగు సినిమా ఖ్యాతి ఏకంగా పాన్ వరల్డ్ వరకు చేరింది. రాజమౌళి డిక్షనరీలో 'ఫెయిల్యూర్' అనే పదమే లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన డైరెక్షన్ లో ఒక్క సినిమాలోనైనా నటించాలని, స్టార్ హీరోయిన్ హీరోలు సైతం సంవత్సరాలకు అది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి దర్శక ధీరుడు రాజమౌళి ఒక క్రేజీ ఆఫర్ ఇస్తే .. ఓ స్టార్ హీరోయిన్ ఆఫర్ ను తిరస్కరించిందట. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆఫర్లు రిజెక్ట్ చేయడానికి గల కారణం ఏంటి?

దర్శక ధీరుడు రాజమౌళి.. ఆయన గురించి ఎంత చెప్పినా ఎంత మాట్లాడినా తక్కువే. ఆయన తెలుగు చలనచిత్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఆయన స్టార్ హీరోలనే కాకుండా కమెడియన్లను, చివరికి 'ఈగ 'లాంటి యానిమేషన్ పాత్రలతో కూడా సక్సెస్ అందుకోగల ఘనుడు రాజమౌళి. ఆయన కెరీర్ వరుస హిట్లతో కొనసాగుతోంది. ఆయన దరక్షకత్వం వహించిన ఒక్క సినిమాలోనైనా నటించారని స్టార్ హీరోలు సైతం సంవత్సరాలకు వేచి ఉంటారు. ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించారు. తన కెరీర్లో ఇప్పటివరకు ఫెయిల్యూర్ ఎరగని దర్శకుడుగా రికార్డు క్రియేట్ చేశారు.

ఆయన రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన మగధీర, బాహుబలి 1, బాహుబలి 2 సినిమాలు ఇలాంటి రికార్డులను క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద ఆయన సినిమాలు కలెక్షన్ల సునామీని సృష్టించి నయా రికార్డులను క్రియేట్ చేశాయనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలాంటి క్రేజీ అండ్ సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజమౌళి ఆఫర్ ఇస్తే ఓ స్టార్ హీరోయిన్ రిజెక్ట్ చేసిందట. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష. దక్షిణాది సినిమాలలో నటించిన ఈ అమ్మడు.. జక్కన్న ఆఫరిస్తే రిజెక్ట్ చేసిందట.

వివరాల్లోకి వెళితే రాజమౌళి 2009లో మగధీర సినిమాతో ఫుల్ ఫామ్ లోకి వచ్చారు. అనంతరం 2010లో కమెడియన్ సునీల్ ను హీరోగా పెట్టి మర్యాద రామన్న అనే సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్గా ముందుగా స్టార్ హీరోయిన్ త్రిష ను హీరోయిన్ సెలెక్ట్ చేశారంట. ఆమని ఊహించుకొని కథను డిజైన్ చేయించారంట. కానీ జక్కన్న ఇచ్చిన ఆ క్రేజీ ఆఫర్ ను నటి త్రిష తిరస్కరించిందట. వాస్తవానికి ఆ ఆ సమయంలో త్రిష సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా రాణిస్తుంది. ఆ సమయంలో తాను కమెడియన్ పక్కన హీరోయిన్ గా నటిస్తే.. తన కెరీర్ కు అలాగే తన ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావించిందట. ఈ మేరకు రాజమౌళి సినిమాను రిజెక్ట్ చేసిందట. దీంతో త్రిష ప్లేస్ లో సలోని హీరోయిన్ గా తీసుకున్నట్లు సమాచారం.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహారాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com